# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 65, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం -23 - మే - 2025


## ఫోన్ ట్యాపింగ్ కేసు.. ఎస్ఐబీ మాజీ చీఫ్‌కు కోర్టు అల్టిమేటం



2లో

జూన్ 20 లోపు హాజరుకావాలని హైదరాబాద్ కోర్టు ఆదేశం

లేకుంటే 'ప్రొక్లెయిమ్డ్ అఫెండర్'గా ప్రకటిస్తామని హెచ్చరిక

మరో నిందితుడు శ్రవణ్ కుమార్ కస్టడీ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

శ్రవణ్ కుమార్‌పై రూ.6.58 కోట్ల మోసం కేసు కూడా నమోదు

## రేషన్ కార్డుకు పెళ్లి సర్టిఫికెట్ కావాలా.. మంత్రి నాదెండ్ల ఏం చెబుతున్నారంటే...!




కొత్త రేషన్ కార్డుకు పెళ్లి సర్టిఫికెట్ అవసరం లేదని మంత్రి నాదెండ్ల స్పష్టీకరణ

దరఖాస్తు చేసిన 21 రోజుల్లోనే కొత్త రేషన్ కార్డు జారీ

జూన్‌లో 4.24 కోట్ల మందికి ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులు

క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రైస్‌కార్డులు ఇవ్వనున్న ప్రభుత్వం

రేషన్ కార్డులో తప్పుల సవరణ ఇక తహసీల్దార్ స్థాయిలోనే!

అమరావతి : కొత్త రేషన్ కార్డు పొందాలంటే వివాహ ధృవీకరణ పత్రం తప్పనిసరి అంటూ జరుగుతున్న ప్రచారంపై ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రేషన్ కార్డుల జారీకి మిగతా..2లో

## దేశంలో కరోనా డేంజర్ బెల్స్.. కేంద్రం హెచ్చరికలు జారీ

2లో



: దేశంలో కరోనా డేంజర్ బెల్స్ మోగిస్తోంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 260 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా కేరళ, మహారాష్ట్ర, తమిళనాడులో అత్యధిక కేసులు గుర్తించబడ్డాయి. వీటిలో కొన్ని కేసులు ఒమిక్రాన్ ICU .1 వేరియంట్ కు సంబంధించినవి కూడా ఉన్నాయి.

# పంటల ప్రణాళిక అనేది చాలా శాస్త్రీయంగా జరగాలి

- మధ్యాహ్న పథకంలో కూడా అందించే అంశం పరిశీలించాలి..
- రైతులు నష్టపోకుండా డిమాండ్ ఉన్న పంటల్ని మాత్రమే సాగయ్యేలా చూడాలి..
- రైతాంగ సమస్యపై ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో చర్చిస్తా..
- ఈ ఏడాది హెచ్డీ బర్లే పొగాకు రకానికి క్రాప్ హాలిడే
- క్యాబినెట్ సబ్ కమిటీతో టెలికాన్ఫరెన్స్?

నిర్వహించిన సీఎం చంద్రబాబు

## తిరుమలకు వచ్చే భక్తులకు టీటీడీ మ్యాంగో జ్యూస్




అమరావతి : : పంటల వారీ సాగు ప్రణాళికపై వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.

ఏ పంటలు ఎంతమేర విస్తీర్ణంలో సాగు చేయాలో రైతులకు ముందే చెప్పడం వల్ల డిమాండ్, సప్లయ్ మధ్య సమతూకం ఉంటుందన్నారు. పొగాకు, కోకో, మామిడి, ధాన్యం రైతుల సమస్యలపై సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం అధికారులు, మంత్రులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీ క్ష జరిపారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. పంటల ప్రణాళిక అనేది చాలా శాస్త్రీయంగా జరగాలని, జాతీయ మిగతా..2లో

## యూపీలో ఘోరం... ప్రిన్సిపాల్ గదిలో బాలికపై సామూహిక అత్యాచారం...



- మురాదాబాద్‌లో 12 ఏళ్ల దళిత బాలికపై దారుణం
- కూల్ డ్రింక్‌లో మత్తుమందు ఇచ్చి అఘాయిత్యం
- ఘటనను వీడియో తీసి ఆన్‌లైన్‌లో పెట్టిన నిందితులు
- బాధితురాలి తల్లి ఫిర్యాదుతో ఐదుగురు మైనర్ల అరెస్ట్
- నిందితులు కూడా దళితులే, బాలికకు పొరుగింటివారే!

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని మురాదాబాద్‌లో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ కార్యాలయంలోనే 12 ఏళ్ల దళిత బాలికపై ఐదుగురు తోటి విద్యార్థులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలికి శీతల పానీయంలో మత్తుమందు కలిపి ఇచ్చి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టారు. ఇంతటితో ఆగకుండా ఈ దారుణాన్ని వీడియో తీసి, ఆన్‌లైన్‌లో కూడా ప్రచారం చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మళ్ళీ ఎన్‌కౌంటర్: బీజాపూర్‌లో ఐదుగురు మావోయిస్టులు హతం

2లో



- ఛత్తీస్‌గఢ్ లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు
- ఈ ఘటనలో ఐదుగురు మావోయిస్టులు మృతి!
- పీడియా అటవీ ప్రాంతంలో ఇంకా కొనసాగుతున్న కాల్పులు
- అబూజ్‌మాడ్ ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టుల హతం, ఇద్దరు జవాన్ల మరణం
- అగ్రనేతలు నంబాల కేశవరావు, సజ్జ నాగేశ్వరరావు కూడా మృతి!
- తప్పించుకున్న మావోయిస్టుల కోసం కొనసాగుతున్న కూంబింగ్

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. తాజాగా బీజాపూర్ జిల్లాలోని పీడియా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇరువర్గాల మధ్య ఇంకా కాల్పులు జరుగుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, నిన్న నారాయణ్‌పూర్ జిల్లా అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో మిగతా..2లో

# నా నరాల్లో రక్తం కాదు సిందూరం మరుగుతోంది...

- 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల పనిపట్టామని వెల్లడి
- పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామన్న ప్రధాని
- సిందూరం తూటాగా మారితే ఏమవుతుందో చూపించామని వెల్లడి
- రాజస్థాన్‌లోని బికనీర్ లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. రాజస్థాన్‌లోని బికనీర్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను కేవలం 22 నిమిషాల్లోనే ధ్వంసం చేశామని తెలిపారు. "ఏప్రిల్ 22 నాటి దాడికి ప్రతిస్పందనగా మే 7న చేపట్టిన ఆపరేషన్‌లో ఉగ్రవాదులకు చెందిన 9 అతిపెద్ద స్థావరాలను 22 నిమిషాల్లో ధ్వంసం చేశాం. సిందూరం తుపాకీ మందుగా మారితే ఏం జరుగుతుందో

## తెలంగాణ సంక్షోభంలో ఉంటే సీఎం గ్లామర్‌పై దృష్టి సారిస్తున్నారు



తెలంగాణ కష్టాల్లో ఉంటే సీఎం రేవంత్ రెడ్డి గ్లామర్‌కే ప్రాధాన్యం: కేటీఆర్

సీఎం తీరు విపరీతం, ప్రాధాన్యాలు గాలికి, రాజకీయ నిజాయతీ శూన్యం

580 మంది రైతుల ఆత్మహత్యలు, పంట నష్టం పట్టించుకోని సీఎం

అందాల పోటీలకు రూ.200 కోట్లు, ఖజానా ఖాళీ అంటూ ప్రచారం

2లో

కాళేశ్వరంపై నోటీసులు కక్ష సాధింపు, కమీషన్ల కోసమేనని ఆరోపణ

మిస్ వరల్డ్ బృందానికి చూపినవన్నీ బీఆర్ఎస్ కట్టినవేనన్న కేటీఆర్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం గ్లామర్ కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ మిగతా..2లో

## మెట్రో సెకండ్ ఫేజ్ కు నిధులు ఇవ్వండి : మంత్రి పొంగులేటి




హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో విస్తరణపై తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తి చేశారు. వర్చువల్ గా పీఎం మోడీ చేతుల మీదుగా పునఃప్రారంభం అయిన వరంగల్ మిగతా..2లో

## కేటీఆర్‌పై కిషన్‌రెడ్డి సీరియస్




హైదరాబాద్ : దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో 103 అమృత్ భారత్ స్టేషన్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారం భిం చారు. తెలంగాణ రాష్ట్రంలో మూ దు అమృత్ భారత్ స్టేషన్లను మోదీ ప్రారం భించారు. ఈ సంద ర్భంగా బేగంపేట రైల్వేస్టేషన్‌లో మిగతా..2లో

# అమరావతి నిర్మాణంలో అంతులేని అవినీతి..

### విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని భవనాలు కట్టాలన్న వైఎస్ జగన్

- అమరావతిలో కొత్త సచివాలయ నిర్మాణంపై వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు
- 53 లక్షల చదరపు అడుగుల భారీ నిర్మాణం అవసరమా అని ప్రశ్న
- ప్రస్తుతం 6 లక్షల చ.అ. విస్తీర్ణంలోనే సచివాలయం, అసెంబ్లీ ఉన్నాయనీ వెల్లడి
- 12 వేల మంది సిబ్బందికి ఇంత విస్తీర్ణం ఎందుకని నిలదీత
- కాంట్రాక్టులు, ఆర్థిక ప్రయోజనాల కోసమే ఈ ప్రయత్నమని జగన్ ఆరోపణ
- హైదరాబాద్‌లోని కేసీఆర్ సచివాలయం 8.58 లక్షల చ.అ. మాత్రమేనని పోలిక

అమరావతి : అమరావతి నిర్మాణం పేరుతో ఏపీలో భారీ అవినీతి జరుగుతోందని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ ఆరోపించారు. బినామీలకు లబ్ధి చేయడానికే అమరావతి పేరుతో వేల కోట్ల కుంభకోణానికి పాల్పడుతున్నారని, తెలంగాణలో 616కోట్లతో సచివాలయం నిర్మిస్తే ఏపీలో రూ.4వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. అమరావతి పనులపై జగన్ తీవ్ర విమర్శలు ఏపీలో అమరావతి పేరుతో భారీ కుంభకోణం జరుగుతోందని మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్ ఆరోపించారు.

తెలంగాణలో సచివా లయ భవనాన్ని రూ. 600 కోట్లతో కేసీ ఆర్ నిర్మిస్తే.. ఏ పీలో 12 వేల మం ది ఉ ద్యో గులకు అవ సర మైన సచి వాల యం ఇప్ప టికే..

**విజయసాయిరెడ్డి... చంద్రబాబుకు లొంగిపోయారు: జగన్ తీవ్ర ఆరోపణలు**






## నోటీసులపై ఏం చేద్దాం?.. ఎర్రవల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్‌తో హరీష్‌రావు భేటీ

2లో




హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీష్ రావు భేటీ అయ్యారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లిన హరీష్‌రావు.. రెండు గంటల నుంచి కేసీఆర్‌తో మంతనాలు సాగిస్తున్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

# జై హనుమాన్ నామస్మరణతో ఆలయాలు





బల్లికురవ, మండలం రిపోర్టర్ - రామాంజనేయులు (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని అంబడిపూడి కొత్తపాలెం నక్కబొక్కలపాడు చెన్నుపల్లి తదితరు గ్రామాలలో హనుమాన్ జయంతిని ఆలయాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. వేకుమజాము నుంచే స్వామి వారికి పంచామృతాభిషేకాలతో అభిషేకాలు నిర్వహించారు. వేకువజాము నుంచే ఆంజనేయ స్వామి దేవస్థానం అర్చకులు స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, దూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అంబడిపూడి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు చందనోత్సవం, హనుమాన్ చాలీసా పారాయణం, శోభయాత్ర నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి పలు గ్రామాల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకుంటూ భక్తులు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. స్వామికి ప్రత్యేక పూజల అనంతరం పల్లకీ సేవ నిర్వహించారు. మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలోని ఆంజనేయస్వామి అర్చకులు అయినవోలు వెంకట సుబ్బాచార్యులు మరియు వారి కుమారుడు శివ సాయి శాస్త్రి వారిచే గ్రామ భక్తులు ఫల పంచామృత అభిషేకంతో పాటు 1008 తమల పాకులతో అర్చన నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఆంజనేయ స్వామి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని కొత్తపాలెం గ్రామ వేద పండితులు అయినవోలు శివసాయి శాస్త్రి ఆకాంక్షించారు. అనంతరం కొత్తపాలెం గ్రామం నందు భక్తులను ఆకట్టుకునే విధంగా కోలాట ప్రదర్శన నిర్వహించారు.గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకొకుండ బల్లికురవ ఎస్ ఐ నాగరాజు మరియు పోలీస్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# వ్యవ'సాయా'నికి ప్రభుత్వం సాయం

- అన్నదాత సుఖీభవ పథకానికి లబ్ధిదారుల గుర్తింపు
- మండలంలో 8733 మంది రైతులకు చేకూరనున్న లబ్ధి



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): అన్నదాత సుఖీభవ పథకం అమలు ద్వారా కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలిచేందుకు త్వరలో ఆర్థిక సాయం అందజేయనుంది. పథకం త్వరలో అమలు కానున్న నేపథ్యంలో ఇటీవల అర్హులను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మండల వ్యాప్తంగా 10,344 మంది పథకం కోసం దరఖాస్తు చేసుకోగా 8733 మంది రైతులను అర్హులుగా తేల్చారు. అత్యధికంగా మండలంలో తుమ్మకోటలో 1709 మంది , పాల్వాయిలో 1481 మంది రైతులు లబ్ధి పొందనున్నారు. కాగా మండలంలోని వివిధ గ్రామాల్లో పథకానికి అర్హులుగా గుర్తించిన లబ్దిదారుల వివరాలు.. రెంటాల -1187, మంచికల్లు - 461, దామెరపాడు - 35, మిట్టగుడిపాడు - 836, రెంటచింతల - 994, పశర్లపాడు - 589, మల్లవరం - 458, గోలి - 983. రైతులకు పీఎం కిసాన్ కింద రూ. 6 వేలు, అన్నదాత సుఖీభవ కింద రూ. 14 వేలు కలిపి మొత్తం రూ. 20 వేలను మూడు విడతలుగా అందించేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సన్నద్ధం చేసింది. గత వైకాపా ప్రభుత్వంలో కేంద్ర సాయంతో కలిపి రూ. 13,500 వంతున మాత్రమే సాయం అందించారు. అయితే అప్పట్లో హామీ మేరకు సాయం అందించలేదనే విమర్శలు వచ్చాయి. విమర్శలకు తావివ్వకుండా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.20 వేలు చెల్లించడానికి సిద్ధం కావడంతో అన్నదాతల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం నిధులు విడుదల చేయగానే నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

# శ్రీ ఆంజనేయం.. ప్రసన్నాజనేయం



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): శక్తి సామర్థ్యాలకు ప్రతిరూపంగా, ధైర్యానికి ప్రతీకగా, స్వామి భక్తికి.. బల సంపన్నతకు సంకేతంగా నిలిచే రామదూత హనుమాన్ జయంతిని భక్తులు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆంజనేయుడిని భక్తితో పూజిస్తే చేపట్టే ప్రతి కార్యంలో విజయం చేకూరి, కీర్తి ప్రతిష్టలు చేకూరతాయన్నది భక్తుల నమ్మకం. రామభక్తులు సూర్యోదయమే లేచి శుచియై సింధూరం రంగు వస్త్రాలు ధరించి ఇంటి పూజా మందిరాల్లో ఆంజనేయుని చిత్రపటాలను సింధూరంతో అలంకరించి తమలపాకు దండలు వేసి నువ్వుల నూనెతో దీపారాధనలు చేశారు. పసుపు రంగు అక్షింతలతో హనుమంతునికి అష్టోత్తర శతనామ పూజలు జరిపారు. రెంటచింతల లోని పరమేశ్వర ఆర్యవైశ్య స్వర్గపురి పక్క ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి మందిరం, పాల్వాయి జంక్షన్, సత్రశాలలో ఆంజనేయ స్వామి విగ్రహాలకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు ఆయా ఆలయాల్లో స్వామివారిని దర్శించుకుని హనుమాన్ చాలీసా పారాయణం చేసి భక్త పరవశం చెందారు.

# డి వడ్డీపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం డి వడ్డిపల్లి గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నటు ఆలయ నిర్వాహకులు ఒలిపి ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వలిపి ఆంజనేయులు మాట్లాడుతూ.. స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సర వైశాఖ మాసం బహుళ నవమి మే నెల 22 హనుమత్ జయంతి సందర్భంగా అత్యంత వైభవంగా స్వామివారికి అభిషేకం పట్టు వస్త్రాలు అన్నదానం సాయంత్రం భజన కార్యక్రమం లు నిర్వహించినట్లు తెలిపారు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమాలలో పాల్గొన్నందుకు శ్రీ అభయాంజనేయ స్వామి వారి కృప కటాక్షాలకు కలగాలని కోరుకుంటున్నాను అన్నారు.

## బొజ్జల సుధీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా పెద్ద బాలశిక్ష పుస్తకాల పంపిణీ

## డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి





శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : ఆధునిక పోటీ ప్రపంచంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే ప్రాథమిక స్థాయిలోనే భాషా మరియు భాషేతర అంశాల పట్ల ప్రావీణ్యత కలిగి ఉండటం చాలా ముఖ్యమని, ఇందుకు పెద్ద బాలశిక్ష బహుళ ప్రయోజనకరమైనది అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆధ్వర్యంలో స్థానిక జయరాం రావు వీధిలోని స్వర్గీయ బొల్లేని రంగయ్య నాయుడు ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పెద్ద బాలశిక్ష పుస్తకాలను పంపిణీ చేశారు.ఆధునిక పోటీ ప్రపంచంలో అన్ని రంగాలలో ప్రావీణ్యం సంపాదించాలన్న తెలుగువారు, తమ మాతృభాష అయిన తెలుగును అభ్యసించాల్సిన ఆవశ్యకతను తెలుసుకోవాలని, ఈ విషయమై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తగిన విజ్ఞానం సంపాదించేందుకు అవసరమైన పెద్ద బాలశిక్ష పుస్తకాలను సుధీర్ రెడ్డి సూచనల మేరకు స్వర్గీయ బొల్లేని రంగయ్య నాయుడు పురపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందిస్తున్నట్లు ఉమేష్ తెలిపారు.ప్రతీ విద్యార్థి తన ప్రజ్ఞా పాటవాలు మెరుగుపరచుకోవాలని ఆశిస్తూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా తమకు పెద్ద బాలశిక్ష అందించినందుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతూ, సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారని ఉమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డా.జి.దశరథాచారి, మిన్నల్ రవి, గాలి మురళి నాయుడు, డా.యం.ఉమేష్ రావు, షేక్ మహబూబ్ బాషా, మునిరాజా యాదవ్, పేట బాలాజీ రెడ్డి, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, భాస్కర్, సంజాకుల మురళీకృష్ణ, యం.యస్.రెడ్డి, సునీల్, భాస్కర్, రియాజ్, కిరణ్ మరియు విశ్రాంత ఉపాధ్యాయుడు రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన ఆంజనేయ, వీరాంజనేయ స్వాములకు పూజలు సురేంద్ర యాదవ్, సర్పంచ్ ఎర్రయ్య



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి జన్మదినం, హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గురువారం తొట్టంబేడు మండలం రాంబట్లపల్లె వద్ద కొలువుదీరిన అభయ ఆంజనేయస్వామి, చోడవరం వద్ద వెలసిన వీర హనుమాన్ కు తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్, మాజీ సర్పంచ్ ఎర్రయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ రెండు చోట్ల ఆంజనేయ స్వామికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరపుకోవాలని, ఆయన ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఇక ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని హనుమాన్ ను వేడుకున్నారు. అనంతరం గ్రామస్తులకు ప్రసాదం పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు తనయుడికి మాస్టర్స్ డిగ్రీ ప్రధానం



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుమారుడు భువనేష్ యునైటెడ్ స్టేట్స్‌లోని న్యూజెర్సీలోని హెూబోకెన్‌లో ఉన్న ఒక ప్రముఖ ప్రైవేట్ పరిశోధనా విశ్వవిద్యాలయం స్టీవెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పట్టభద్రుడయ్యాడు. ఇంజనీరింగ్ మరియు సైన్స్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీని పొందాడు. బుధవారం ఈ సంస్థ 153వ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని న్యూజెర్సీలోని హెూల్మ్‌డెల్‌లోని పి ఎన్ సి బ్యాంక్ ఆర్ట్స్ సెంటర్‌లో గ్రాడ్యుయేషన్ వేడుక జరిగింది.స్టీవెన్స్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు డాక్టర్ నారిమన్ ఫర్వార్దిన్ ఈ డిగ్రీలను అధికారికంగా ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్యెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొని మాస్టర్స్ డిగ్రీ పట్టా అందుకున్న తమ కుమారుడు భువనేష్ ను అభినందించారు.



## బాలిబోయిన వారి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం వగ్గంపల్లి పంచాయతీ భూమిరెడ్డిపల్లి గ్రామంలో బాలిబోయిన రమణయ్య - తిరుపాలమ్మ గార్ల కుమారుడు ఆదినారాయణ కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, బాలి బోయిన పిచ్చయ్య, ఎలికా అచ్చయ్య,శ్రీరామ శ్రీనివాసులు, మితికాల బాలకృష్ణ, షేక్ షరీఫ్, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,కటికల వెంకటరత్నం, పుట్లూరి మాలకొండయ్య గంగిరెడ్డి వెంకటరెడ్డి , పుట్లూరి,రవీంద్రారెడ్డి బాలి బోయిన మల్లికార్జున, బాలే బోయిన మాధవ, పుట్లూరి విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## పలు వివాహ, హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆకుపాటి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం తూర్పు కట్టక్రింద పల్లిలో హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మాచవరం గ్రామం



నందు తోకల మౌనిక చౌదరి వివాహ వేడుకలో పాల్గొన్నీ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి తదుపరి కందుకూరు టౌన్ శ్రీ శ్రీ శ్రీరామభక్త దక్షిణముఖ వీరాంజనేయస్వామి వారి దేవస్థానం నందలి హనుమాన్



జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు తరువాత కనిగిరి టౌన్ గుజ్జుల చెందు సాయి వివాహ వేడుకలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బొత్స సాయి, పేరం నితీష్, సిద్ధవటం ఆదినారాయణ, కనిగిరి చేన్న, తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వరి కుటుంబాన్ని పరామర్శించిన బియ్యపు.శ్రీవాణిరెడ్డి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని ఊరందూరు గ్రామానికి చెందిన పాగాల రాజేశ్వరి ఇటీవల ఆకస్మిక మృతి చెందారు. ఆమె కర్మ క్రియల్లో పాల్గొన్న మాజీ



శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్ రెడ్డి, సుమన్, నవీన్, సాయి,శ్రీకాళహస్తి నియోజకవర్గ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు బంగారుగారి.దిలీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జల జన్మదినం సందర్భంగా రిషితా రెడ్డి అన్నదానం



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని 32వ వార్డులో ఆ వార్డు టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ, అధ్యక్షులు బి.రుకేష్ ఆధ్వర్యంలో గురువారం పేదలకు అన్నదానం చేశారు.పేదల పెన్నిధి, బొజ్జల ముద్దుల తనయుడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని షఫీ అన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్, కంఠా రమేష్, షాకీర్ ఆలీ, కాలప్ప రెడ్డి, నాగరాజు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలిపేటలో ఘనంగా సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు : మునిరాజు యాదవ్



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : నియోజకవర్గ శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు 6వ వార్డు పరిధిలో గల పద్మశాలివీధిలో బిసి విభాగం, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.6 వ వార్డు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తీర్థం వెంకటేశ్వర్లు, పద్మజ, ఎల్లయ్య, మహేంద్ర, తిరుపాల్, ముని రాఘవులు, వెంకటేష్, శంకరయ్యలతో కలిసి మునిరాజా యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అనంతరం అందరికీ మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డా.జి.దశరథాచారి, మిన్నల్ రవి, గాలి మురళి నాయుడు, డా.యం.ఉమేష్ రావు, షేక్ మహబూబ్ బాషా, మునిరాజా యాదవ్, పేట బాలాజీ రెడ్డి, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, భాస్కర్, సంజాకుల మురళీకృష్ణ, యం.యస్.రెడ్డి, సునీల్, భాస్కర్, రియాజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా జీలుగుమిల్లిలో బైక్ ర్యాలీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎస్ఐ నవీన్ కుమార్



(శుభోదయం న్యూస్), జీలుగుమిల్లి: మండల కేంద్రం జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, బైక్ ర్యాలీ విహెచ్ పి రాష్ట్ర నేత టీఎస్ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు చిరంజీవి శర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్



దంపతులు స్వామి వారిని దర్శించుకుని స్వర్ణ (బంగారు) నామం అందజేశారు. అనంతరం స్వామి వారి భక్తులు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జై-హనుమాన్, జై-శ్రీరామ్ అంటూ నినాదాలతో గ్రామంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. జీలుగుమిల్లి ఎస్సై నవీన్ కుమార్ స్వామివారి దర్శనం అనంతరం జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్, మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాంబాబు, ఆలయ కమిటీ చైర్మన్ కోలా ధర్మరాజు, వైస్ చైర్మన్ కొప్పుల అన్నవరం, సెక్రటరీ గంధం నాగేశ్వరావు, చిట్లూరి చంద్రావు, బొంతు నాగరాజు, కక్కిరాల మురళి, మాతంశెట్టి కిషోర్, విహెచ్ పి నాయకులు వేదుల జనార్ధన రావు, దాసు సంక్షేమ సంఘం అధ్యక్షులు పాముల ప్రసాద్, సంఘం కార్యదర్శి జెట్టి రామకృష్ణ, నేలటూరి సత్యం, బట్టు సందీప్, గడ్డం జనార్ధన్, పోలుకొండ నరసింహ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో బోరు వేసి గ్రామస్తులకు మంచినీటి కొరత తీర్చిన ఎమ్మెల్యే చిర్రి



(శుభోదయం న్యూస్), జీలుగుమిల్లి: మండలంలోని దర్భగూడెం గ్రామంలో ఎన్నో సంవత్సరాల క్రితం నుంచి గ్రామస్తులకు నీటి ఎద్దడి ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఆ సమస్యపై ఆరా తీసారు. ప్రత్యేక శ్రద్ధతో తన సొంత ఖర్చులతో సుమారు 5 లక్షల



రూపాయలతో మంచినీటి బోరును ఏర్పాటు చేశారు. నూతనంగా నిర్మించిన మంచినీటి బోరును గురువారం సాయంత్రం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతులు మీదుగా గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు. ఎన్నో ఏళ్ళుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తుల సమస్యను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కరించినందుకు దర్భగూడెం గ్రామస్తులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెంలో 3 వాటర్ ట్యాంక్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



(శుభోదయం న్యూస్), కొయ్యలగూడెం: మండలం లో కొయ్యలగూడెం పంచాయతీ పరిధిలో 3 వాటర్ ట్యాంక్ నిర్మాణాలకు గురువారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శంకుస్థాపన చేశారు. నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొయ్యలగూడెం ప్రజలు మంచినీటి కొరత తీర్చేందుకు కూటమి ప్రభుత్వంలో మూడు వాటర్ ట్యాంకులను నిర్మించేందుకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి



అంచనా వ్యయం సుమారు 1కోటి 65లక్షల రూపాయలు ఉందన్నారు. ప్రజల సమస్యలు తీర్చడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తీర్చాలంటే అది ఒక కూటమి ప్రభుత్వంకే సాధ్యమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు తోట రవి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు ఇచ్చిన దాత కొల్లూరి విశేశ్వరరావు విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొయ్యలగూడెం మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ శాఖల భవనాలకు స్థలాలు బహుకరించిన కొల్లూరి విశ్వేశ్వరరావు విగ్రహాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు ప్రారంభించారు. నేటి సమాజంలో గజం స్థలం ఇవ్వడానికే ఆలోచిస్తున్న ఈ రోజుల్లో ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు కొన్ని ఎకరాల భూమిని బహుకరించిన కొల్లూరి విశ్వేశ్వరరావు సేవా గుణాన్ని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం మండల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రరాజ్యాలకు సవాల్ విసిరిన గీసుకొండ మండలం వీరగోని సందీప్



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : గాలి కంటే ఆరు రెట్ల వేగం అంటే సెకనుకు రెండు కిలో మీటర్లు.... నిమిషానికి నూట ఇరవై కిలో మీటర్లు వేగంతో ప్రయాణించే హైపోసోనిక్ మిసైళ్లను స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసి అగ్రరాజ్యాలకు సవాలు విసిరిన టీం సభ్యుల్లో ఒకడు.......మన తెలుగోడు... మన గీసుకొండ గ్రామ ముద్దు బిడ్డ..అతనే మన వీరగొని సందీప్ఇది హీరోయిజం అంటె...గౌరవం ఇవ్వాలిసింది కరెన్సీ కోసం కెమెరా ముందు కులికే నటులకో, సెంచరీలు కొట్టే క్రికెటర్లకో, తొడగొట్టి రైలాపి దూపూలతో వందమందిని చితక్కొట్టే యాక్టర్లకు కాదు.యాడ్ రెమ్యూనేషన్ పెంచుకునేందుకు సెంచరీలు చేసే క్రికెటర్లకు కాదు.హీరోలంటే శత్రుదేశం మనవైపు చూడాలంటేనే వెన్నులో వణుకు పుట్టించే సైంటిస్ట్ వీరగొని సందీప్ లాంటి వాళ్ళు మన అసలుహీరోలు. మన అభిమానానికి అర్థం పరమార్థం ఉండాలి.. వీళ్లు మన అభిమాన హీరోలు అంటే... ఇలాంటి హీరోను కన్న వారి తల్లికి పాదాభిషేకం చెయ్యాలి, ఇదీ నా భారత భూమి, ఈ దేశంలో ఉన్న మహానుభావుడుకి పాదాభివందనం, మనవి ఏమనగా ఈ హీరో గురించి ఎంత చెప్పినా తక్కువే..

## మాదరి భాగ్యరెడ్డి వర్మ సేవలు చిరస్మరణీయం



తెలంగాణ స్టేట్ బ్యూరోబ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) మే 22 : గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంగం (ఏఐఏవైయస్) అధ్యక్షులు కర్కనాగరాజు ఆధ్వర్యంలో హైదరాబాద్ అంబేద్కర్ మాదరి భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతిని మూసాపేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ గూడ్స్ షెడ్ రోడ్ అంబేద్కర్ స్టేట్యూ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిధిగా రాష్ట్ర దళిత నాయకులు కర్క పెంటయ్య విచ్చేసి భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్మ దళితసమాజానికి చేసిన సేవలగురించి కొనియాడారు.దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ మే 22, 1888న జన్మించారు. సంఘసంస్కర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్రమండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటకమండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాదు ప్రాంతంలో సంఘసంస్కరణలకై కృషిచేశాడు. ఆదిహిందూ సర్వీసెస్ సంస్థను స్థాపించి దాని ద్వారా బాల్య వివాహాలు,దేవాదాసి,జోగిని, మాతంగి, బేసివిని, తదితర సాంఘీక మూఢచారాల పై మద్యపానం మరియు మూఢనమ్మకాల పై నిజాం నవాబులు, బ్రిటిష్ వారితో అలుపెరుగనిపోరాటం చేసి వాటిని రూపు మాపడంలో విజయం సాధించారు.బాలికల కోసం చాదర్ ఘాట్ లో 26 బాలికల ఉన్నతల పాఠశాలలను స్థాపించారు. వారి సేవలను గుర్తించి నిజాం ప్రభుత్వం 26 పాఠశాలల లో తెలుగు భాషను ప్రవేశపెట్టారు. లండన్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి భారత దేశం తరుపున దళితుల సమస్యల పై మాట్లాడే అర్హత బాబాసాహెబ్ అంబేద్కర్ అని ప్రకటించారు. తెలంగాణా ప్రభుత్వం వారి జీవిత చరిత్రని పాఠ్య పుస్తకాలలో చేర్చాలని, ట్యాంక్ బండ్ వద్ద కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత నాయకులు కర్క పెంటయ్య,అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క స్వామి,కర్కడాకయ్య,శివరాజ్ యాదవ్, యాదయ్య యాదవ్, గురజాల రాజు,జగన్, పాషా,గురజాల రమేష్,రమేష్ పాటిల్,కర్కమహేష్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి వ్యాల్ల హరీష్ రెడ్డి పౌండేషన్ చేయూత..! పేదవారికి నేనున్నానని.. అండగా నిలుస్తున్న వ్యాళ్ళ హరీష్ రెడ్డి



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి రామగుండం నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటూ అండగా నేనున్నానని నిలుస్తున్నారు... ఈ మేరకు గురువారం రామగుండం కార్పొరేషన్ ఎనిమిదవ డివిజన్ పరిధిలో తల్లితండ్రులు లేని నిరుపేద యువతి తహేరా వివాహాన్ని నానామ్మ తాతలు నిర్వహిస్తున్నారని, వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి ఆదేశాలతో, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికారం ప్రతినిధి ఎండి జాహిద్ పాష ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ఎన్ వి రమణారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను హాజరై యువతి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గం లోని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నేనున్నానంటూ విహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అండగా వ్యాళ్ళ హరీష్ రెడ్డి నిలుస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి అందరికి అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ.. వారికి పేద ప్రజల పక్షాన నిలిచేందుకు భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా హరీష్ రెడ్డికి యువతి కుటుంబ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సున్నిబరేలివి ఆర్గనైజేషన్ అధ్యక్షులు అఫ్జల్ రజ్వి అడ్వకేట్, షానవాజ్ రాజా, బూరుగు వంశీకృష్ణ, రోడ్డ సంపత్, గుండవేని సంతోష్ యాదవ్, సువర్ణ నాగేశ్వరరావు రాణి తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ శిబిరాన్ని సందర్శించిన స్టేట్ అబ్జర్వర్ ఎన్ వి దుర్గాప్రసాద్



రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): రామగుండం మండలంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ టి పి సి లో మూడు రోజులుగా కేపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్, పాఠశాల నిర్వహణ మరియు నాయకత్వ లక్షణాలు క్లాస్ రూమ్ ఆక్టివ్ లెర్నింగ్ అనే అంశంపై పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాలకు చెందిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు కే జి బి వి స్పెషల్ ఆఫీసర్స్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లకు శిక్షణ కార్యక్రమం జరుగుతున్నది.ఈ కార్యక్రమనికి గురువారం నాడు స్టేట్ అబ్జర్వర్ ఎన్ వి దుర్గాప్రసాద్ పాల్గొని, పాఠశాల నిర్వహణ నైపుణ్యాలు అలవర్చు కోవాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేయాలని,సబ్జెక్టు లో అభ్యసన ఫలితాలు సాధించేలా, విద్యావ్యవస్థలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా భోధన క్లాస్ రూం ఆక్టివ్ లెర్నింగ్ జరిగేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ జి జయరాజు,మండల విద్యాధికారి చంద్రయ్య,రిసోర్స్ పర్సన్ లు ఆగయ్య, రాగమయి, భవాని, పురుషోత్తం,టెక్నికల్ పర్సన్ దినేష్, సి అర్ పి వెంకటేష్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్, శుభోదయం న్యూస్): భాగ్యరెడ్డి వర్మ జయంతి పురస్కరించుకొని గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అధికారులు , సిబ్బంది ఆయనకు ఘనంగా నివాళులర్పించారు . ఆయన చిత్రపటానికి పూల మాల వేసిన అనంతరం డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం భాగ్యరెడ్డి వర్మచేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీ హరి , రెవెన్యూ అధికారి ఆంజనేయులు , అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు , ఎ . ఇ . చంద్రమౌళి , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు , సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి , హెల్త్ అసిస్టెంట్ సంపత్ , జూనియర్ అసిస్టెంట్ శంకర్ స్వామి , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి భవన్ లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ను పలు సమస్యలపై కలిసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం మండలం, రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్): సింగరేణి భవన్లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ( ఎస్ సి సి ఎల్) చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బలరాం నాయక్ ని రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గోదావరిఖని ఏరియా హాస్పిటల్లో మెరుగైన వైద్య సేవలందించేందుకు అనేక కీలక అభ్యర్థనలు చేశారు. ప్రస్తుతం గోదావరిఖని ఏరియా హాస్పిటల్ ను రామగుండం ప్రాంతంలోని కార్మికులకే కాకుండా మంచిర్యాల, మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి మరియు భూపాలపల్లి ప్రాంతాల నుండి కూడా వేలాదిమంది సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు వైద్య సేవల కోసం ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో హాస్పిటల్ సదుపాయాలను విస్తరించడం అత్యవసరమని వారు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సీఎండీ గారిని వినతి పూర్వకంగా కోరిన ముఖ్యమైన అంశాలు ఇవే : శాశ్వత ప్రతిపాదికన స్పెషలిస్ట్ వైద్యుల నియామకం: 1. న్యూరో ఫిజిషియన్2. పెడియాట్రిషియన్ (శిశు వైద్య నిపుణుడు)3. %జుచీ% స్పెషలిస్ట్ (కానీ, ముక్కు, గొంతు)4. ఓఫ్థాల్మోలాజిస్టు ( కంటివైద్యుడు)5. రేడియోలాజిస్టు6. ఎక్స్ట్రా ఫిజిషియన్7. న్యూరో ఫిజీషియన్ 8. కంటి వైద్య నిపుణులుఈ నియామకాలు జరిగితే కార్మికులకు ప్రాథమికం నుండి స్పెషలిస్టు స్థాయి వరకు సమగ్ర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని వారు అభిప్రాయపడ్డారు.సాంకేతిక సిబ్బంది నియామకాలు: 2డి ఎకో మరియు టిఎంటి టెక్నీషియన్/ఆపరేటర్ నియామకం కోసం కూడా ప్రతిపాదన చేశారు. ఈ పరీక్షలు గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణలో కీలక పాత్ర పోషిస్తాయి.డయాలసిస్ యూనిట్ విస్తరణ: ప్రస్తుతం ఉన్న డయాలసిస్ బెడ్స్ సంఖ్యను దృష్టిలో ఉంచుకుని, అదనంగా 5 బెడ్స్ మంజూరు చేయాలని కోరారు. పెరుగుతున్న కిడ్నీ సంబంధిత రోగాల వల్ల డయాలసిస్ అవసరం అధికమవుతున్న నేపథ్యంలో ఈ అభ్యర్థన తగినదే అని వారు తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గోదావరిఖని ఏరియా హాస్పిటల్ ను ఒక ఆధునిక వైద్య సదుపాయాలతో కూడిన, కార్మికులకు సులభంగా అందుబాటులో ఉండే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్గా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. సి ఎం డి బలరాం నాయక్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వినతిని సానుకూలంగా పరిశీలిస్తూ, కార్మికుల ఆరోగ్యమే సంస్థ అభివృద్ధికి మౌలికం అని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు సూచనలిచ్చారు.

# ఆర్సీబీలోకి పవర్ హిట్టర్.. ప్రకటన విడుదల



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టులోకి కొత్త ఆటగాడు చేరాడు. ఇంగ్లండ్ బ్యాటర్ జేకబ్ బెతెల్ స్థానాన్ని యాజమాన్యం న్యూజిలాండ్ స్టార్ టిమ్ సీఫర్ట్ తో భర్తీ చేసింది. ఇందుకు సంబంధించి ఐపీఎల్ గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. కాగా 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో ఐపీఎల్-2025 వారం పాటు వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మే 17 నుంచి లీగ్ పునః ప్రారంభమైంది. అయితే, మధ్యలో విరామం వచ్చిన కారణంగా మే 25న జరగాల్సిన ఫైనల్.. జూన్ 3కు షెడ్యూల్ అయింది.

మే 24న స్వదేశానికి

ఈ నేపథ్యంలో జాతీయ జట్టు విధుల దృష్ట్యా పలు ఫ్రాంఛైజీలకు చెందిన విదేశీ ఆటగాళ్లు ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు దూరం కానున్నారు. జేకబ్ బెతెల్ కూడా ఈ జాబితాలో ఉన్నాడు. ఇంగ్లండ్ జట్టుతో చేరే క్రమంలో అతడు ఆర్సీబీని వీడనున్నాడు. మే 24న అతడు స్వదేశానికి వెళ్లనున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ ముగిసిన తర్వాత జేకబ్ బెతెల్ ఆర్సీబీని వీడనున్నాడు.

సెంచరీ మిస్

ఈ క్రమంలో అతడి స్థానాన్ని కివీస్ వికెట్ కీపర్ బ్యాటర్ టిమ్ సీఫర్ట్‌తో ఆర్సీబీ భర్తీ చేసింది. కాగా న్యూజిలాండ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో 66 మ్యాచ్‌లు ఆడిన టిమ్ సీఫర్ట్ 1540 పరుగులు సాధించాడు. అతడి ఖాతాలో పది అర్ధ శతకాలు ఉండగా.. అత్యధిక స్కోరు 97. కాగా టిమ్ సీఫర్ట్ రూ. 2 కోట్ల ధరతో ఆర్సీబీలో చేరనున్నాడు. మే 24 నుంచి అతడు జట్టుకు అందుబాటులోకి వస్తాడు. కాగా జేకబ్ బెతెల్ ఆర్సీబీ తరఫున ఈ సీజన్‌లో కేవలం రెండు మ్యాచ్‌లు ఆడి 67 పరుగులు సాధించాడు. ఇందులో ఓ అర్ధ శతకం (55) ఉండటం విశేషం. మరోవైపు ఆర్సీబీకి ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం (మే 23) సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో, మంగళవారం (మే 27) లక్నో సూపర్ జెయింట్స్‌తో పాటిదార్ సేన తలపడనుంది.

ప్లే ఆఫ్స్ బెర్తులు ఖరారు

కాగా ఐపీఎల్-2025లో గుజరాత్ టైటాన్స్, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ ఇప్పటికే ప్లే ఆఫ్స్ చేరగా.. ముంబై ఇండియన్స్ బుధవారం తమ బెర్తును ఖరారు చేసుకుంది. ఇక టాప్-4లో ఉన్న గుజరాత్ టైటాన్స్ కూడా ఇంగ్లండ్ బ్యాటర్ జోస్ బట్లర్ సేవలను ప్లే ఆఫ్స్‌లో కోల్పోనుంది. వెస్టిండీస్‌తో సొంతగడ్డపై సిరీస్ నేపథ్యంలో బట్లర్ గుజరాత్‌కు దూరం కానున్నాడు. మరోవైపు.. ఈ నెల 26 తర్వాత దక్షిణాఫ్రికాకు చెందిన రికెల్టన్, కార్బిన్ బాష్..

ఇంగ్లండ్ ప్లేయర్ విల్ జాక్స్ ముంబై జట్టును వీడనున్నారు. ఈ క్రమంలో ఫ్రాంఛైజీ వారి స్థానాలను జానీ బెయిర్‌స్టో (రూ. రూ.5.25 కోట్లు), రిచర్డ్ గ్లీసన్ (రూ. కోటి)తో పాటు శ్రీలంక ఆటగాడు చరిత అసలంక (రూ. 75 లక్షలు)తో భర్తీ చేసిన విషయం తెలిసిందే.

# అతడి బాటలో నడుస్తా.. ప్రొఫెషనల్‌గా సిమ్రన్‌జీత్ కౌర్



న్యూఢిల్లీ: భారత మహిళా బాక్సర్ సిమ్రన్‌జీత్ కౌర్ ప్రొఫెషనల్‌గా మారనుంది. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్యం నెగ్గిన 29 ఏళ్ల సిమ్రన్‌జీత్ కౌర్ ... అమెరికా మాజీ బాక్సర్ రాయ్ జోన్స్, భారత బాక్సర్ మన్‌దీప్ జాంగ్రాతో ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఏడాది భారత్ నుంచి నిశాంత్ దేవ్, అమిత్ పంఘాల్ ప్రొఫెషనల్‌గా మారగా... ఇప్పుడు ఆ జాబితాలో సిమ్రన్‌జీత్ కూడా చేరింది. కాగా 2020 టోక్యో ఒలింపిక్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించిన సిమ్రన్‌జీత్... ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పలు పతకాలు నెగ్గింది. ఈ ఏడాది జాతీయ చాంపియన్‌షిప్ 65 కేజీల విభాగంలో రెండో స్థానంలో నిలిచిన కౌర్... అమెచ్యూర్ బాక్సింగ్ నుంచి ప్రొఫెషనల్‌గా మారాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది.

అతడి బాటలోనే నడుస్తా

'ప్రొఫెషనల్ కెరీర్ ప్రారంభించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. మన్‌దీప్ జాంగ్రా ఇప్పటికే దేశం గర్వపడే విజయాలు సాధించారు. అతడి బాటలోనే నడుస్తూ మెరుగైన ఫలితాలు సాధించేందుకు నావంతు ప్రయత్నం చేస్తా. ఈ ప్రయాణంలో రాయ్ జోన్స్ సహకారం మరవలేను' అని సిమ్రన్‌జీత్ పేర్కొంది. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గిన భారత బాక్సర్ విజేందర్ సింగ్... దేశం నుంచి తొలి ప్రొఫెషనల్ బాక్సర్‌గా మారగా... ఆ తర్వాత వికాస్ కృషన్, సరితా దేవి, నీరజ్ గోయత్ వంటి పలువురు బాక్సర్లు ప్రొఫెషనల్స్‌గా మారారు. కాగా పంజాబ్ నుంచి తొలి మహిళా ప్రొఫెషనల్ బాక్సర్‌గా సిమ్రన్ నిలవనుండటం విశేషం.

భారత జట్టు పసిడి బోణీ

న్యూఢిల్లీ: జూనియర్ ప్రపంచకప్ షూటింగ్ టోర్నీలో భారత జట్టు పసిడి బోణీ కొట్టింది. జర్మనీ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో హరియాణాకు చెందిన యువ షూటర్ కనక్ స్వర్ణ పతకంతో మెరిసింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్ ఫైనల్లో బుధవారం 17 ఏళ్ల కనక్ 239 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. 8 మంది షూటర్లు పాల్గొన్న 24 షాట్ల తుదిపోరులో కనక్ తన గురితో అదరగొట్టింది. 'ఆరంభంలో కాస్త ఒత్తిడికి లోనయ్యా. కానీ ఆ తర్వాత మెరుగైన ప్రదర్శన చేయడం ఆనందంగా ఉంది.' అని కనక్ వెల్లడించింది. మాల్డోవాకు చెందిన అన్నా దుల్స్ 1.7 పాయింట్ల తేడాతో రెండో స్థానంలో నిలిచి రజతం దక్కించుకోగా... చెన్ యెన్ చింగ్ (చైనీస్ తైపీ) కాంస్యం గెలుచుకుంది. అంతకుముందు జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో భారత్ నుంచి ఇద్దరు షూటర్లు ఫైనల్‌కు అర్హత సాధించారు. కనక్ 571 పాయింట్లతో, ప్రాచి 572 పాయింట్లతో తుదిపోరుకు చేరారు.

# ఆర్‌సీబీలో ఎంట్రీ ఇచ్చిన టీ20 డేంజరస్ ప్లేయర్.. ఎవరి ప్లేస్‌లో వచ్చాడంటే?



: ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు చేరుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గురువారం ఇంగ్లాండ్ స్టార్ జాకబ్ బెథెల్ స్థానంలో ఆటగాడిని ప్రకటించింది. మే 23న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్ తర్వాత బెథాల్ ఆర్‌సీబీని విడిచిపెట్టి, జాతీయ జట్టులో చేరడానికి మే 24న ఇంగ్లాండ్‌కు బయలుదేరుతాడు. అతను ప్లేఆఫ్స్‌లో జట్టుతో ఉండడు. మే 29న బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల స్వదేశీ సిరీస్ కోసం ఇంగ్లాండ్ వన్డే జట్టులో బెథాల్ సభ్యుడిగా ఉంటాడు. బెతల్ స్థానంలో టిమ్ సీఫెర్ట్‌ను ఆర్‌సీబీ రూ. 2 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భర్తీ మే 24 నుంచి అమలులోకి వస్తుంది. అంటే, లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే ఆర్‌సీబీ చివరి లీగ్ దశ మ్యాచ్‌కు సీఫెర్ట్ అందుబాటులో ఉంటాడు. సీఫెర్ట్ గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ (%ణజ%) జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. న్యూజిలాండ్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ టిమ్ సీఫెర్ట్ 66 టీ20 మ్యాచ్‌లు ఆడిన అనుభవం కలిగి ఉన్నాడు. అందులో అతను 1540 పరుగులు చేశాడు. ఫిట్‌గా లేని ఫిల్ సాల్ట్ లేకపోవడంతో బెథెల్ తన ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌పై అతను 12 పరుగులు చేశాడు. తదుపరి మ్యాచ్‌లో అతను 55 పరుగులు చేసి, విరాట్ కోహ్లీతో కలిసి 97 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అతను రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. వేలంలో బెథెల్‌ను రూ.2.60 కోట్లకు కొనుగోలు చేశారు.

రెండో స్థానంలో ఆర్‌సీబీ..

RCB ప్లేఆఫ్స్‌లో తన స్థానాన్ని నిర్ధారించుకున్నప్పటికీ, చివరి రెండు లీగ్ మ్యాచ్‌లు కూడా వారికి చాలా ముఖ్యమైనవి. క్వాలిఫైయర్ 1 ఆడటం వల్ల ఫైనల్‌కు చేరుకోవడానికి అదనపు అవకాశం లభిస్తుంది. కాబట్టి, క్వాలిఫైయర్ 1 ఆడగలిగేలా జట్టు టాప్-2 స్థానంలో నిలిచే అవకాశం కోసం చూస్తోంది. ప్రస్తుతం, రజత్ పాటిదార్ నేతృత్వంలోని ఆర్‌సీబీ 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలతో 17 పాయింట్లతో పాయింట్ల పట్టికలో రెండవ స్థానంలో ఉంది. ఈ వారం ప్రారంభంలో, దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగీ న్గిడి స్థానంలో జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానిని %=జదీ% జట్టులోకి తీసుకుంది. ఇంగ్లాండ్‌తో జరిగే ఏకైక నాలుగు రోజుల టెస్ట్ తర్వాత ముజారబాని RCB శిబిరంలో చేరనున్నాడు.

# SPORTS

# ఇంగ్లండ్ టూర్‌కు భారత జట్టు ప్రకటన.. కెప్టెన్‌గా ఆయుశ్, వైభవ్ సూర్యవంశీకి చోటు

## ఆయుశ్ మాత్రే- వైభవ్ సూర్యవంశీ





ఇంగ్లండ్‌లో నెల రోజుల పాటు పర్యటించనున్న భారత అండర్-19 జట్టు

: ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే అండర్-19 జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి జూనియర్ సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. ఐదు వన్డే, రెండు మల్టీ- డే మ్యాచ్‌లు ఆడేందుకు సెలక్టర్లు పదహారు మందితో కూడిన జట్టును ఎంపిక చేశారు. జూన్ 24- జూలై 23 వరకు సుదీర్ఘకాలం పాటు భారత జట్టు ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఇందులో భాగంగా తొలుత 50 ఓవర్ల ఫార్మాట్లో వార్మప్ మ్యాచ్ జరుగనుంది. అనంతరం ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. అనంతరం ఇరుజట్ల మధ్య రెండు మల్టీ-డే మ్యాచ్‌లు జరుగుతాయి.

**కెప్టెన్‌గా ఆయుశ్, వైభవ్ సూర్యవంశీకి చోటు**

ఇక ఇంగ్లండ్ టూర్‌కు వెళ్లే భారత యువ జట్టుకు ముంబై ఆటగాడు, చెన్నై సూపర్ కింగ్స్ యువ సంచలనం ఆయుశ్ మాత్రే కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అతడికి డిప్యూటీగా అభిజ్ఞాన్ కుందును సెలక్ట్ చేశారు. అదే విధంగా.. ఐపీఎల్-2025లో దుమ్మురేపిన రాజస్తాన్ రాయల్స్ చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీకి కూడా ఈ జట్టులో చోటు దక్కింది. ఈ నేపథ్యంలో అందరి దృష్టి ఆయుశ్, వైభవ్‌ల ఆట తీరుపైనే ఉండనుంది. పొట్టి క్రికెట్‌లో అదరగొట్టిన ఈ ఇద్దరు యంగ్ స్టార్లు.. యాభై ఓవర్లు, రెడ్ బాల్ క్రికెట్‌లో యూకేలో ఎలా రాణిస్తారనేది ఆసక్తికరంగా మారింది. కాగా ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన పద్నాలుగేళ్ల వైభవ్ సూర్యవంశీ.. మొత్తంగా ఏడు మ్యాచ్‌లు ఆడి 252 పరుగులు సాధించాడు. మరోవైపు.. ఆయుశ్ మాత్రే చెన్నై తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగి.. ఆరు మ్యాచ్‌లు ఆడి 206 పరుగులు పూర్తి చేసుకున్నాడు. తద్వారా ఐపీఎల్-2025లో తమదైన ముద్ర వేయగలిగారు.

ఇంగ్లండ్ పర్యటనకు భారత అండర్-19 పురుషుల జట్టు

ఆయుష్ మాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్‌సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), హర్‌వన్ష్ సింగ్ (వికెట్ కీపర్), ఆర్.ఎస్. అంబరీష్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ పటేల్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మొహ్మద్ ఇనాన్, ఆదిత్య రానా, అన్మోల్‌జీత్ సింగ్.

స్టాండ్ బై ప్లేయర్లు: నమన్ పుష్కక్, డి. దీపేశ్, వేదాంత్ త్రివేది, వికల్ప్ తివారి, అలంకృత్ రాపోలే (వికెట్ కీపర్).

భారత్ అండర్-19 వర్సెస్ ఇంగ్లండ్ అండర్-19: 2025 షెడ్యూల్

-జూన్ 24- 50 ఓవర్ల వార్మప్ గేమ్- లోబోరో యూనివర్సిటీ

-జూన్ 27- తొలి వన్డే- హెూవ్

-జూన్ 30- రెండో వన్డే- నార్తాంప్టన్

-జూలై 2- మూడో వన్డే- నార్తాంప్టన్

-జూలై 5- నాలుగో వన్డే- వోర్సెస్టర్

-జూలై 7- ఐదో వన్డే- వోర్సెస్టర్

-జూలై 12- తొలి మల్టీ డే మ్యాచ్- బెకింగ్‌హామ్

-జూలై 20- రెండో మల్టీ డే మ్యాచ్- చెమ్స్‌ఫోర్డ్.

# ఐపిఎల్ హిస్టరీలో రోహిత్ అత్యంత చెత్త రికార్డ్.. రిటైర్ మెంట్ అందుకేనా?



2025 ఐపీఎల్ సీజన్ ఉత్కంఠ భరితంగా కొనసాగుతోంది. పోటీ చివరి దశకు చేరుకుంటున్న తరుణంలో, ప్లే ఆఫ్స్ బెర్త్ ను ఖరము చేసుకున్నాయి జట్లు. ఇప్పటికే గుజరాత్ టైటాన్స్, బెంగళూరు బ్లాస్టర్స్, పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించగా, ఇప్పుడు ముంబయి ఇండియన్స్ కూడా నాలుగో జట్టుగా అర్హత పొందింది. అయితే ఈ సీజన్‌లో స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మపై తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి. దీనికి కారణం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ కేవలం 5 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు సింగిల్ డిజిట్ స్కోరులో ఔటైన ప్లేయర్‌గా రోహిత్ ఓ చెత్త రికార్డు నమోదు చేసుకున్నాడు. మొత్తం 82 సార్లు రోహిత్ రెండంకెల స్కోరు చేయకుండానే పెవిలియన్ చేరాడు. ఈ జాబితాలో తరువాత స్థానాల్లో దినేష్ కార్తిక్ (72), విరాట్ కోహ్లీ (59), రాబిన్ ఊతప్ప (57), శిఖర్ ధవన్ (56) లు ఉన్నారు. ఈ గణాంకాలు చూస్తే రోహిత్ ప్రదర్శన పట్ల తీవ్ర విమర్శలు రావడం సహజం. ఇక గత రాత్రి జరిగిన వాంఖడే వేదికగా ముంబయి ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన కీలక పోరులో, ముంబయి టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది.ఢిల్లీ ఛేదనలో ఆదిలోనే కీలక వికెట్లు కోల్పోయి తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంది. టాప్ ఆర్డర్ విఫలమవడం వల్ల ఒక్కదశలోనూ లక్ష్యం చేరేలా ఆడలేకపోయారు. సమీర్ రిజ్వీ (39), విప్రాజ్ నిగమ్ (20), అశుతోష్ శర్మ (18) మాత్రమే స్వల్ప ప్రతిఘటన ఇచ్చారు. ముఖ్యంగా ముంబయి బౌలర్లు విజృంభించారు. మిచెల్ శాంట్నర్, జస్‌ప్రీత్ బుమ్రాలు 3 వికెట్లు తీసుకోగా..

ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, విల్ జాక్స్, కర్ణ్ శర్మలు ఒక్కో వికెట్ తీసుకున్నారు. వీరి దెబ్బకి ఢిల్లీ పూర్తిగా చేతులెత్తేసింది. ఈ విజయంతో ముంబయి టాప్ 4లోకి ప్రవేశించింది.

రోహిత్ శర్మ సీజన్ పొడవునా పరాజయాలు, ఫామ్ కోల్పోవడం, ఇప్పుడు చెత్త రికార్డుతో కూడిన ఈ ఘట్టం అభిమానులను కలవరపెట్టింది.

ఇటీవలి కాలంలో రోహిత్ కెప్టెన్సీ నుంచి తప్పుకోవడం, బ్యాటింగ్ లోనూ ప్రభావం తగ్గడం నేపథ్యంలో ఆయన రిటైర్మెంట్ గురించి ఊహాగానాలు ఊపందుకున్నాయి.

# దంచికొట్టుడులో తోపు.. కేఎల్ రాహుల్ అరుదైన రికార్డ్?

ఐపీఎల్ చరిత్రలో భారత వికెట్‌కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. అత్యధిక సీజన్లలో 500 పరుగులు పూర్తి చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానాన్ని అందుకున్నారు. మొత్తం 7 సీజన్లలో 500కి పైగా పరుగులు చేసిన రాహుల్, ఈ ఘనతను ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సాధించారు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ 8 సీజన్లలో 500ం పరుగులు చేసి అగ్రస్థానంలో ఉండగా, డేవిడ్ వార్నర్‌తో పాటు కేఎల్ రాహుల్ 7 సీజన్లతో రెండో స్థానంలో ఉన్నారు. శిఖర్ ధవన్ ఐదు సీజన్లలో ఈ మైలురాయిని చేరుకుని మూడో స్థానంలో కొనసాగుతున్నారు. వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ లక్ష్యంగా నిలిపిన 181 పరుగుల విజయలక్ష్యాన్ని చేధించే క్రమంలో రాహుల్ కేవలం 11 పరుగులు మాత్రమే చేయగలిగారు. ట్రెంట్ బౌల్ట్ బౌలింగ్‌లో రాహుల్ అవుట్ అయ్యారు. బౌల్ట్ వేసిన బంతికి బయటకి ఆడిన రాహుల్ ఎడ్జ్ తీసుకోవడంతో వికెట్‌కీపర్ రిక్టన్ చురుకైన క్యాచ్‌తో రాహుల్ ని పెవిలియన్‌కి పంపించారు. బౌల్ట్ 18వ ఐపీఎల్ సీజన్‌లో లో ఎనిమిదో వికెట్ తీసుకున్న సందర్భమిదే. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు రాహుల్ 12 మ్యాచ్‌ల్లో 504 పరుగులు చేశారు. ఆయన సగటు 56.00 కాగా, స్ట్రైక్ రేట్ 148.67. అయితే, ముంబైతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఢిల్లీ బ్యాటర్లు రాహుల్ సహా తక్కువ స్కోర్లకే వెనుదిరిగారు. మిచెల్ శాంట్నర్, జస్‌ప్రీత్ బుమ్రా తలదన్నలేని బౌలింగ్‌తో ఢిల్లీ పతనాన్ని ప్రారంభించారు. మిగతా బ్యాటర్లు కూడా ఒత్తిడికి లోనై ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 59 పరుగుల తేడాతో ఓడింది. కేఎల్ రాహుల్ ఇటువంటి ఘనత సాధించినప్పటికీ, జట్టు విజయం మాత్రం అతనికి దక్కలేదు. అయినప్పటికీ, వ్యక్తిగతంగా 500ం పరుగులతో మరో రికార్డు తన ఖాతాలో వేసుకున్న రాహుల్, ఐపీఎల్‌లో తన స్థిరతను మరోసారి నిరూపించారు. మొత్తంగా కేఎల్ రాహుల్ బ్యాట్ తో దరగొట్టిన తన టీం మాత్రం ప్లేఆఫ్స్ కు చేరడంలో విఫలమైంది.



# సినిమా చిత్రం

## ఉస్తాద్ కూడా లైన్ లోకి వచ్చినట్లే..




పవన్ కళ్యాణ్ సినిమా అంటేనే ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ ఉంటుంది. రాజకీయంగా బిజీగా ఉన్నప్పటికీ సినిమాల మీద తన ఫ్రీక్వెన్సీ తగ్గించని పవన్, ఇప్పుడు మరోసారి కెమెరా ముందుకు వస్తున్నారు. 'గబ్బర్ సింగ్' తరవాత హరీష్ శంకర్ - పవన్ కళ్యాణ్ కాంబోలో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా షూటింగ్ జూన్ నుండి మళ్లీ ప్రారంభం కానుంది. ఈ సినిమా ఇప్పటికే టైటిల్, లుక్ పోస్టర్లతో మాస్ ఫ్యాన్స్ లో హైప్ క్రియేట్ చేసింది. మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం కోసం గత కొంతకాలంగా ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కి ఇది మంచి గుడ్ న్యూస్. షూటింగ్ ఆలస్యం కావడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన అభిమానులకు, జూన్ షెడ్యూల్‌తో ఈ సినిమా మళ్లీ హై స్పీడ్‌లో వెళ్తుందని మేకర్స్ ప్రకటించారు. తాజాగా విడుదలైన పోస్టర్ పవన్ మాస్ ఇమేజ్‌కు చక్కటి ప్రతిరూపంగా నిలిచింది. రెండు చేతులు కలిపే స్టైల్, డైనమిక్ డిజైన్‌తో విడుదలైన ఈ పోస్టర్ మాస్ హైప్‌ను మళ్లీ రెట్టింపు చేసింది. ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా, సంగీతాన్ని రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' తరవాత మళ్లీ పవన్ - డీఎస్పీ కాంబోకి ఓ బ్లాస్టింగ్ మాస్ ఆల్బమ్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. పవన్ స్టైల్‌కు తగినట్లు స్క్రిప్ట్ డిజైన్ చేసినట్లు సమాచారం. పవన్ రాజకీయ స్థాయిలో ప్రజ లతో కలిసే మార్గం, ఆయన నమ్మకాలు.. వీటికి తగ్గట్లు కథ రూపొందించారని బజ్ ఉంది. ఓ భారీ మాస్ ఎంటర్‌టైనర్ గా ఈ సినిమా తెరపై వచ్చేందుకు సిద్ధమవుతోంది. హరీష్ శంకర్ కూడా మళ్లీ తన మార్క్ డైలాగ్ రైటింగ్‌తో పవన్ అభిమానులకు బాక్సాఫీస్ పండగ చూపించనున్నాడు. ఈ ప్రాజెక్ట్ త్వరగా పూర్తిచేసి విడుదల చేసేందుకు మేకర్స్ స్పీడ్ పెంచుతున్నారు. ఈ మధ్య పవన్ కళ్యాణ్ సినిమాలు పొలిటికల్ డీలేలకు గురవుతున్న సందర్భంలో, 'ఉస్తాద్ భగత్ సింగ్' షూట్ రీస్టార్ట్ అవుతుండటం అభిమానుల లోని నిరాశను తొలగించింది. జూన్ షెడ్యూల్‌లో పవన్ పూర్తి డేట్స్ ఇవ్వనుండటంతో కథనం మెరుగ్గా ప్రోగ్రెస్ అవు తుందనడం ఖాయం. ఇక పవన్ %-% హరీష్ కాంబో బలం ఎలా ఉంటుందో తెలియాలి అంటే మరికొంత కాలం ఆగాల్సిందే. ఇప్పటికే హరిహర వీర మల్లు షూటింగ్ పూర్తి చేసిన పవన్ మరోవైపు %వా+% సినిమాకు కూడా ఫినిషింగ్ టచ్ ఇస్తున్నారు. ఈ రెండు సినిమాలు ఇదే ఏడాదిలో వచ్చే అవకాశం ఉంది.

## ఎన్టీఆర్ బ్లండర్ మిస్టేక్ చేశాడా?



టీజర్ రిలీజ్ అవ్వకముందే వార్ 2 సినిమాపై హైప్ గట్టిగానే ఉంది. రిలీజ్ డేట్ గురించి బయట ఏదో నామమాత్రంగా చెప్పినా కూడా సోషల్ మీడియాలో కావాల్సినంత బజ్ వచ్చింది. కానీ టీజర్ తరువాత సీన్ ఒక్కసారిగా మారిపోయింది. టాక్ నుంచి బిజినెస్ వరకు సినిమా చుట్టూ నెగిటివ్ వైబ్ ఎక్కువగా వైరల్ అవుతోంది. ఎన్టీఆర్ కారణంగా ఇంతకుముందు తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ హక్కుల కోసమే 75 కోట్ల వరకు రిస్క్ తీసుకోవాలి అనుకున్న వారు ఇప్పుడు 50 కోట్లకు తగ్గారు అని కూడా టాక్ నడుస్తుంది . ఆ రేటుకు ఇస్తే ఓకే, లేదంటే లేదు అంటున్నారు అంటే టీజర్ ఎంతగా ఇంపాక్ట్ చూపించిందో అర్థం చేసుకోవచ్చు. సినిమాలో బాలీవుడ్ స్టైల్ కు తగ్గట్లే రెగ్యులర్ కంటెంట్ ఉంటుందనే అనుమానాలు గట్టిగానే వస్తున్నాయి. ఇవన్నీ పక్కన పెడితే ఎన్టీఆర్ అసలు ఈ టైమ్ లో ఇలాంటి రోల్ చేయడం ఎంతవరకు కరెక్ట్ అనే అనుమానాలు వస్తున్నాయి. ఏ రేంజ్ లో హిట్టయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. హాలీవుడ్ టెక్నీషియన్స్ సైతం అతని పర్ఫామెన్స్ కు ఫిదా అయ్యి ఎన్టీఆర్ తో సినిమా చేయాలని ఉందని ఓపెన్ గానే చెప్పారు. ఇక జపాన్ లో కూడా ఎన్టీఆర్ మంచి క్రేజ్ ఏర్పడింది. దేవర అంటే కంటే ముందే ఒప్పుకున్న కమిట్మెంట్. ఆ సినిమా కంటెంట్ కూడా రొటీన్ అనే వాదన ఉంది. అది కేవలం అనిరుద్, ఎన్టీఆర్ వల్ల 500 కోట్లు కొట్టేసింది అనే వారు కూడా ఉన్నారు. ఇక ఇచ్చిన బూస్ట్ తో బాలీవుడ్ లో క్రేజ్ ను మరో లెవెల్ కు తీసుకు వెళ్ళడానికి ఎన్టీఆర్ అక్కడ వార్ 2 లాంటి ప్రయోగాలు చేయడంలో తప్పు లేదు. కానీ కంటెంట్ గురించి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. టీజర్ చూశాక అందులో ఉన్న కంటెంట్ చూస్తే ఎన్టీఆర్ మార్క్ కు తగ్గ స్టఫ్ లేదు అనేలా చాలా రకాల కామెంట్స్ వస్తున్నాయి. ఫుల్ సినిమాలో ఇంతకంటే ఇంకేముంటుంది అనేలా మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. దీంతో ఎన్టీఆర్ పెద్ద బ్లండర్ మిస్టేక్ చేశాడా అని ఫ్యాన్స్ లో అనుమానం మొదలవుతోంది. హృతిక్ రోషన్, కియారా రోల్స్ బాగానే హైలెట్ అయ్యాయి. కానీ ఎన్టీఆర్ మార్క్ కు తగ్గ కంటెంట్ అయితే టీజర్ లో హైలెట్ కాలేదు. ఇక కెరీర్ నెక్స్ట్ లెవెల్ కు వెళుతున్న క్రమంలో ఎన్టీఆర్ చాలా జాగ్రత్తగా ప్రాజెక్టులు సెలెక్ట్ చేసుకోవాల్సిన సమయం ఇది. అలాంటిది వార్ 2 దెబ్బేస్తే నెక్స్ట్ చేయబోయే సినిమాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. తారక్ నెక్స్ట్ నీల్ డ్రాగన్ సినిమా ఉంది. దానిపై నమ్మకం పెట్టుకోవచ్చు. ఇక దేవర 2 అంటే ఏదైనా మ్యాజిక్ జరగాలి. నెల్సన్ కూడా లైన్ లో ఉన్నాడు. సరైన ట్రాక్ లో సెట్ చేసుకుంటే సోలో హీరోగా 1000 కోట్ల మార్క్ ను అందుకునే టైమ్ ఇది. కానీ వార్ 2 తేడా కొడితే మళ్ళీ సెట్టవ్వడానికి కష్టపడాలి. ఇక వార్ 2 అనేది బ్లండర్ మిస్టేకా లేదంటే అంచనాలను అందుకొని ఏదైనా మ్యాజిక్ చేస్తుందా అనేది రిలీజ్ తరువాత తెలుస్తుంది.

## హీరోయిన్స్ మధ్య గొడవ క్లీయర్...!



సీనియర్ హీరోయిన్స్ సిమ్రాన్, జ్యోతిక మధ్య కోల్డ్ వార్ అంటూ గత కొన్ని రోజులుగా మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న విషయం తెల్సిందే. సిమ్రాన్ చేసిన వ్యాఖ్యల కారణంగా జ్యోతిక బాగా హర్ట్ అయిందని, దాంతో ఆమె కూడా తీవ్ర పదజాలంతో పేరు ప్రస్తావించకుండా కౌంటర్ ఇచ్చిందని, ఇద్దరి మధ్య కోల్డ్ వార్ కొనసాగుతోంది అంటూ గత కొన్ని రోజులుగా మీడియాలో ప్రముఖంగా కథనాలు వస్తున్నాయి. మూడు నాలుగు వారాలుగా వీరి గురించి తమిళ మీడియాతో పాటు తెలుగు మీడియాలోనే వార్త కథనాలు వస్తున్న నేపథ్యంలో అసలు ఇద్దరి మధ్య ఏం జరుగుతుంది అనే విషయంపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. తాజాగా సిమ్రాన్ నటించిన టూరిస్ట్ ఫ్యామిలీ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఆ సినిమా సక్సెస్ జోష్ లో ఉన్న సిమ్రాన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది.

అవార్డ్ వేడుకలో మరో హీరోయిన్‌ను డబ్బా క్యారెక్టర్స్ చేస్తుంది అంటూ చేసిన వ్యాఖ్యలపైనా స్పందించింది. మా ఇద్దరి మధ్య ఎలాంటి గొడవ లేదని సిమ్రాన్ పేర్కొంది. తాను చేసిన వ్యాఖ్యలను కొందరు వక్రీకరించారని, ఆమె సైతం స్పందించిన తీరు క్షమాపణలు చెప్పిందని సిమ్రాన్ పేర్కొంది.

క్షమించమని మెసేజ్ చేయడం ద్వారా మా ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని సిమ్రాన్ తెలియజేసింది. డబ్బా కార్టెల్ వెబ్ సిరీస్‌లో జ్యోతిక పాత్ర విషయమై సిమ్రాన్ అవమానకరంగా మాట్లాడింది అంటూ వివాదం మొదలు అయింది. అమ్మ పాత్రల్లో నటించినా పర్వాలేదు కానీ డబ్బా పాత్రల్లో నటించడం అనేది అస్సలు ఇష్టం లేదని సిమ్రాన్ వ్యాఖ్యలు చేయడంతో అసలు వివాదం మొదలు అయింది. జ్యోతిక అభిమానులు ఆ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్నారు. చివరకు జ్యోతిక కూడా స్పందించడం ద్వారా వివాదం మరింత ముదిరింది. సిమ్రాన్, జ్యోతిక మధ్య వివాదం మెల్ల మెల్లగా రాజుకుంటుంది అనుకుంటున్న సమయంలో ఇద్దరూ కూడా తెర వెనుక మాట్లాడుకుని వివాదం లేకుండా చూసుకున్నట్లుగా సిమ్రాన్ మాటలను బట్టి అర్థం అవుతుంది. సాధారణంగానే హీరోయిన్స్ మధ్య వివాదాలు అనేవి కామన్ కామగా జరుగుతూ ఉంటాయి. అయితే యంగ్ హీరోయిన్స్ మధ్య కెరీర్‌లో పోటీ నేపథ్యంలో గొడవలు జరుగుతూ ఉంటాయి, కానీ ఇలా సీనియర్ హీరోయిన్స్ మధ్య మాటా మాటా పెరగడం అనేది విడ్డూరంగా ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అభిమానుల పేరుతో కొందరు చేసిన అతి కారణంగా వీరి మధ్య గొడవ అనేది మరింత పెద్దగా మారింది. సిమ్రాన్ తాజా వ్యాఖ్యలతో జ్యోతిక క్షమాపణలు చెప్పిందని, ఇద్దరి మధ్య ఎలాంటి వివాదం లేదని క్లారిటీ వచ్చింది. అయితే ఇప్పటి వరకు జ్యోతిక మాత్రం ఈ విషయమై, రాజీ గురించి పెద్దగా నోరు విప్పడం లేదు.

## బన్నీ చాలా కష్టపడుతున్నాడు.. ఇదే సాక్ష్యం






పుష్ప 2 తో బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ సినిమాకు రెడీ అవుతున్నాడు. పుష్ప 2 సినిమా తర్వాత వెంటనే త్రివిక్రమ్ సినిమాను చేయాల్సిన బన్నీ కొన్ని కారణాల వల్ల అట్లీ సినిమాను కమిట్ అయ్యాడు. చాలా స్పీడ్‌గా సినిమా పనులు జరుగుతున్నాయి. సినిమా అనుకున్నది మొదలుకుని ప్రీ ప్రొడక్షన్ వర్క్‌ను జెట్ స్పీడ్‌తో ముగించేందుకు దర్శకుడు అట్లీ చాలా ప్రయత్నాలు చేస్తున్నాడు. అంతర్జాతీయ స్థాయి టెక్నాలజీని ఈ సినిమాకు వినియోగించబోతున్నట్లు సినిమా ప్రకటన సమయంలోనే అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ సినిమాలో అల్లు అర్జున్ పాత్ర గురించి పలు ఆసక్తికర పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇప్పటి వరకు అట్లీ ఎలా బన్నీని చూపించబోతున్నాడు అనే విషయంలో క్లారిటీ రాలేదు. కానీ కచ్చితంగా గతంలో మాదిరిగా కాకుండా చాలా కొత్తగా, ఇప్పటి వరకు ఏ సినిమాలో కనిపించని విధంగా బన్నీ కనిపించబోతున్నాడు అనిపిస్తుంది. అందుకోసం ఫిజికల్‌గా బన్నీ చాలా కష్టపడుతున్నాడు. అల్లు అర్జున్ ప్రస్తుతం లాయిడ్ స్టీవెన్స్ ఆధ్వర్యంలో ఫిజికల్ ఫిట్‌నెస్‌కి వర్కౌట్‌లు చేస్తున్నాడు. సాధారణంగానే బన్నీ చాలా ఫిట్‌గా ఉంటాడు. రెగ్యులర్‌గా గంటల తరబడి వర్కౌట్‌లు చేస్తాడు. అయితే ఇప్పుడు ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్ లాయిడ్ ఆధ్వర్యంలో కసరత్తులు చేస్తున్న నేపథ్యంలో మరింతగా అల్లు అర్జున్ బాడీ రాటు తేలడం ఖాయం అని అభిమానులు నమ్ముతున్నారు. గతంలో పలువురు స్టార్స్‌కి ఫిట్‌నెస్ ట్రైనర్‌గా వ్యవహరించిన లాయిడ్ వారి బాడీని అనూహ్యంగా మార్చాడు. ఇప్పుడు అల్లు అర్జున్ బాడీ కూడా కొత్త రూపు సంతరించుకోవడం ఖాయం. అల్లు అర్జున్‌ను ఎంత కష్టపెడుతున్న విషయాన్ని లాయిడ్ రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ వస్తున్నాడు. తాజాగా బన్నీ చేతికి ఉండే స్మాట్ వాచ్ లో వర్కౌట్‌కి సంబంధించిన లెక్కలు చూపించాడు. 295 కేలరీలు బర్న్ అయ్యే విధంగా బన్నీ వర్కౌట్ చేశాడు. అంతే కాకుండా ఆ సమయంలో హార్ట్ రేట్ అత్యధికంగా నమోదు అయింది. ఎంతగా బన్నీ కష్టపడుతున్నాడో ఈ నెంబర్స్‌ను చూస్తే అర్థం అవుతుంది. ఇంత కష్టపడితే కచ్చితంగా ఓ రేంజ్ లుక్ రావడం ఖాయం. అట్లీ గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ముఖ్యంగా అట్లీ జవాన్ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు చేసింది. బన్నీ గత చిత్రం దాదాపుగా రూ.2000 కోట్ల వసూళ్లను నమోదు చేసింది. వీరిద్దరి కాంబోలో రాబోతున్న సినిమా కనుక కచ్చితంగా మరో వెయ్యి కోట్ల సినిమా ఇండస్ట్రీకి దక్కబోతుంది అంటూ బన్నీ ఫ్యాన్స్ చాలా నమ్మకంగా ఉన్నారు.

సోషల్ మీడియాలో ఈ సినిమా కోసం ఎదురు చూస్తూ పోస్ట్‌ల మీద పోస్ట్‌లు పెడుతున్న వారు చాలా మంది ఉన్నారు. బన్నీ పుష్ప 2 తో క్రియేట్ చేసిన రికార్డ్‌ను అట్లీ సినిమాతో బ్రేక్ చేస్తాడా అనేది చూడాలి. పాన్ ఇండియా మూవీగా ఈ సినిమా వచ్చే ఏడాది విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## బచ్చన్ బ్యూటీ కవ్వింపులకు ఫిదా



పూణేకి చెందిన ముద్దుగుమ్మ భాగ్యశ్రీ బోర్సే టాలీవుడ్‌లో సెటిల్ కావడానికి ప్రయత్నాలు చేస్తోంది. నటిగా, మోడల్‌గా కెరీర్‌లో ముందుకు సాగుతున్న ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు రవితేజ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన మిస్టర్ బచ్చన్ సినిమాతో పరిచయం అయింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద అతి పెద్ద డిజాస్టర్‌గా నిలిచింది. పైగా సినిమాలో భాగ్యశ్రీ బోర్సే పాత్రను ప్రాముఖ్యత లేకుండా దర్శకుడు డిజైన్ చేశాడు. అయినా కూడా తన అందంతో భాగ్యం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ అందంతో టాలీవుడ్‌లో మరో అవకాశం దక్కించుకుంది.

ఏకంగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండతో కలిసి నటించిన భాగ్యశ్రీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కాంబోలో రూపొందిన కింగ్‌డమ్ సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది. ఆ సినిమాతో పాటు మరో తెలుగు సినిమాలోనూ భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపిక అయిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆ విషయమై క్లారిటీ రాలేదు. ఇంకా చర్చల దశలోనే ఆ సినిమా ఉందని తెలుస్తోంది. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు గాను ఈ అమ్మడు తెగ ప్రయత్నాలు చేస్తోంది.

కింగ్‌డమ్ సినిమా హిట్ అయి, అందులో ఈమె పాత్రకు గుర్తింపు లభిస్తే తప్పకుండా టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా ఈ అమ్మడు మారడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇక ఈ అమ్మడు ఇన్‌స్టాగ్రామ్‌లో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.తాజాగా మరోసారి ఇన్‌స్టాలో భాగ్యశ్రీ బోర్సే తన కవ్వించే చూపులతో అందమైన ఫోటోలను షేర్ చేసి నెటిజన్స్‌ను ఫిదా చేసింది. బ్లూ డిజైనర్ ఔట్ ఫిట్‌లో భాగ్యశ్రీ మోడల్‌గా కెమెరాకు ఫోజ్‌లు ఇచ్చిన విధానం, కెమెరా వైపు కవ్వించే విధంగా చూడటంతో ఫోటోలకు తెగ వైరల్ అవుతున్నాయి.

ఇంత అందంగా ఉన్న భాగ్యశ్రీ కి ఒక్క సాలిడ్ హిట్ పడితే ఆమెను పట్టుకోవడం ఎవరి వల్ల కాదని, ఆమెను ఇండస్ట్రీలో టాప్ స్టార్‌గా చూడబోతున్నామని నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మంచి భవిష్యత్తు ఉన్న భాగ్యశ్రీ కాస్త జాగ్రత్తగా సినిమాలను ఎంపిక చేసుకుంటే కచ్చితంగా టాలీవుడ్‌తో పాటు ఇతర సినిమా ఇండస్ట్రీలోనూ పెద్ద సినిమాల్లో చేసే అవకాశాలు దక్కించుకోవచ్చు అంటున్నారు. హిందీ చిత్రం యారియాన్ తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడికి మొదటి సినిమా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చి పెట్టలేదు.

అయితే మోడల్‌గా పలు ప్రాజెక్ట్‌లు చేయడం ద్వారా సినిమా ఇండస్ట్రీ ప్రముఖుల దృష్టిని ఆకర్షించింది. దాంతో మిస్టర్ బచ్చన్ సినిమాతో పాటు మరికొన్ని సినిమాల్లోనూ ఈమెకు నటించే అవకాశాలు దక్కాయి. నైజీరియాలోని లాగోస్ లో భాగ్యశ్రీ బోర్సే చదువుకుంది. ఇండియాలో బిజినెస్‌మేనేజ్మెంట్ చేసింది. మోడలింగ్ పై ఆసక్తితో ఒక ఎజెన్సీలో జాయిన్ అయ్యి పలు కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించింది. ఈమె ముఖ్యంగా క్యాడ్‌బరీ డైరీ మిల్క్ సిల్క్ యాడ్ ద్వారా గుర్తింపు దక్కించుకుంది.

## వార్ 2 : ఎన్టీఆర్ నెట్టాల్సిందే..?



బాలీవుడ్‌లో అత్యంత భారీగా రూపొందుతోన్న స్పై యూనివర్స్ సినిమా వార్ 2 పై తెలుగులో అభిమానుల అంచనాలు మొదట్లో బాగానే ఉండేవి. హృతిక్ రోషన్ ఎన్టీఆర్ కాంబినేషన్, అగ్ర నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిలింస్ బ్యానర్, స్పై యాక్షన్ నేపథ్యంలో అటు నేషనల్‌గా ఇటు తెలుగు మార్కెట్లోనూ సినిమాపై ఆసక్తి నెలకొంది. కానీ తాజాగా విడుదలైన టీజర్ మాత్రం అందరినీ నిరాశపరిచింది. హృతిక్ స్టైలిష్‌గా కనిపించాడనే దానికంటే ఎన్టీఆర్ పై చూపించిన విజువల్స్, డైలాగ్ డెలివరీపై సోషల్ మీడియాలో భారీగా నెగటివ్ కామెంట్లు రావడం షాక్‌కు గురిచేసింది. ఇక ఇదే సమయంలో మరో ప్రక్క రజనీకాంత్ %-% లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తోన్న కూలి బజ్ మాత్రం టాప్ గేర్‌లో ఉంది. "100 డేస్ టు కూలి" వీడియోతో మొదలైన ప్రమోషన్, అనిరుధ్ నేపథ్య సంగీతం, రాజనీ గెటప్.. ఇవన్నీ కలిసి ఈ సినిమాకు పెద్దగా పాజిటివ్ బజ్ తీసుకొచ్చాయి. అలాగే నాగార్జున క్రేజ్ తో కూడా హైప్ గట్టిగానే ఎక్కించారు. ముఖ్యంగా తమిళంతో పాటు తెలుగులోనూ కూలీ ప్రమోషన్ స్పీడ్ పెరిగిపోతుండటం గమనార్హం. ఒక వేళ ఇలాగే కొనసాగితే కూలీ తెలుగు బాక్సాఫీస్ వద్ద వార్ 2 ని దాటేస్తుందనే మాట వినిపిస్తోంది. ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తున్నది.. వార్ 2 కు తెలుగు మార్కెట్లో హైప్ లోపిస్తున్న విషయం. హృతిక్ నేమ్‌కి ఉత్తరాదిలో మార్కెట్ ఉన్నా, సౌత్‌లో మాత్రం ఎన్టీఆర్ మీదే పూర్తి భారం పడింది. కాబట్టి ఈ నెగటివ్ ట్రెండ్‌ను తిరగమొయ్యాలంటే ఇక నుండి ఎన్టీఆర్ స్వయంగా ప్రమోషన్ బాధ్యతలు చేపట్టాల్సిన అవసరం ఉంది. టీజర్ విఫలమైన నేపథ్యంలో ట్రైలర్‌తో పెద్ద ఎఫెక్ట్ తీసుకురావడమే ఒక్కటే మార్గం. ఆపై మీడియా ఇంటర్వ్యూస్, ఈవెంట్స్, సోషల్ మీడియా అప్‌డేట్స్.. అన్ని దశల్లోనూ ఎన్టీఆర్ ప్రమోషన్ లో ముందుండాలి. ఈ సినిమా ఎన్టీఆర్‌కు ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్. బాలీవుడ్ లో ఫుల్ స్కేల్ ఎంట్రీగా ఈ సినిమాను చూడటం, ఆ స్థాయిలో తన పాత్రకు ప్రాముఖ్యత రావాలన్నదే అభిమానుల ఆశ. కానీ మొదటి మెట్టు అయిన టీజర్ అంచనాలు అందుకోలేకపోవడం ఇప్పుడు ప్రమోషన్ వైపు మరింత శ్రద్ధ అవసరమని చెబుతోంది. ఇక యష్‌రాజ్ ఫిలింస్‌కు సౌత్ మార్కెట్లో ఎప్పటికప్పుడు మద్దతిచ్చే ఎన్టీఆర్‌లాంటి స్టార్ అవసరం తప్పనిసరి. సాధారణంగా ఈ స్థాయిలో పాన్ ఇండియా సినిమాల్లో తెలుగు మార్కెట్ కోసం డిజైన్ చేసే స్పెషల్ ప్రెజెంటేషన్ ఉంటుంటుంది. కానీ వార్ 2 టీజర్ మాత్రం అక్కడే తడబడింది. ఇది తేలికగా తీసుకునే విషయం కాదు. ఇప్పుడైనా దర్శకుడు అయాన్ ముఖర్జీ, నిర్మాతలు, ఎన్టీఆర్ కలిసి భారీ స్ట్రాటజీతో ప్రమోషన్ స్ట్రాటజీ రూపొందించాలి. లేదంటే కూలీ ముందు వార్ 2 స్పీడ్ తగ్గే అవకాశాలున్నాయి. తెలుగులో సినిమాకి మిగిలిన హైప్ అంతా ఇప్పుడు ఎన్టీఆర్ మీదే ఆధారపడి ఉంది.